క్లుప్తంగా

నేడు కలెక్టరేట్‌లో 'గ్రీవెన్స్'

తిరుపతి అర్బన్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం సోమవారం కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ డే నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అర్జీలు స్వీకరించనున్నారు. కార్యక్రమానికి కలెక్టర్ వెంకటేశ్వర్‌తోపాటు అన్ని శాఖల ఉన్నతాధికారులు హాజరుకానున్నట్లు కలెక్టరేట్ సిబ్బంది వెల్లడించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్



పోలీసుల అదుపులో నిందితులు

పాకాల : మండలంలోని మొగరాల పంచాయతీ శేషాపురం సమీపంలోని మామిడి తోటలో ఆదివారం నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ సుదర్శన్ ప్రసాద్ తెలిపారు. నిందితులు కేవీ దేవీప్రసాద్, బి.వెంకటేష్, పి.లక్ష్మణ్‌రెడ్డి, కె.భరత్, ఎన్.దేవేంద్ర, కె.మహేంద్రనాయుడు(పాల చిన్న) నుంచి రూ.3,600 నగదు, ఆరు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అరెస్ట్ చేసిన వారిని కోర్టులో హాజరు పరచనున్నట్లు వివరించారు. ఈ క్రమంలో మొబైల్ గ్యాంబ్లింగ్‌పై సైతం పోలీసులు దృష్టి సారించాలని పాకాల వాసులు కోరుతున్నారు. ఇటీవల కాలంలో ఆన్‌లైన్ జూదం నిర్వహిస్తూ వందలాది కుటుంబాలను వీధిన పడేస్తున్నవారిపై చర్యలు చేపట్టాలని సూచిస్తున్నారు. మొబైల్ గ్యాంబ్లింగ్‌లో స్థానిక టీడీపీ నేత కీలకపాత్ర పోషిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

ఉత్తమ సేవలకు పురస్కారం

తిరుపతి అర్బన్/ క్రైమ్ : తిరుపతిలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేశ్వర్ చేతులమీదుగా 479 మంది ఉద్యోగులకు అవార్డులు ప్రదానం చేశారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు వారు పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవంలో అవార్డులు పొందడం గర్వంగా ఉందన్నారు. మరింత ఉత్సాహంతో ప్రజాసేవకు పునరంకితం అవుతామని వెల్లడించారు.



కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న తిరుపతి కార్పొరేషన్ కమిషనర్ మౌర్య, అవార్డు అందుకుంటున్న డీఆర్‌ఓ నరసింహులు, సూక్ష్మ సేద్యం జిల్లా అధికారి సతీష్, డీపీఓ ప్రసాద్‌రావు, ఆర్‌డీఓ రామ్మోహన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవేంద్రరెడ్డి, ఇరిగేషన్ అధికారి లక్ష్మీదుర్గ, డీపీఓ రామ్మోహన్



కలెక్టరేట్ డీటీ రేఖ, ఆర్‌అండ్‌బీ అధికారి రెడ్డయ్య, డీఈఓ కేఎస్‌ఎన్ కుమార్, జిల్లా రిజిస్ట్రార్ శ్రీరామకుమార్, డీఆర్‌డీఏ పీడీ శోభనబాబు, డీటీ రామచంద్ర,ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారి చెన్నయ్య, ఉద్యానశాఖ జిల్లా అధికారి దశరథరామిరెడ్డి, మత్స్యశాఖ జిల్లా అధికారి నాగరాజు, ఇరిగేషన్ ఎస్ఈ మల్లికార్జున్‌రెడ్డి



లీడ్ బ్యాంక్ మేనేజర్ విశ్వనాథ్‌రెడ్డి, మైనింగ్ ఏడీ బాలాజీనాయక్, స్కిల్ డెవలప్‌మెంట్ జిల్లా అధికారి లోకనాథం, జిల్లా క్రీడాధికారి సయ్యద్ బాషా, టూరిజం రీజనల్ డైరెక్టర్ రమణప్రసాద్, టూరిజం జిల్లా అధికారి జనార్దన్‌రెడ్డి , డీపీఆర్‌ఓ బాలకొండయ్య, సమాచార పౌరసంబంధాలశాఖ ఫొటోగ్రాఫర్ రవి, వీడియో గ్రాఫర్ గురుప్రసాద్, కలెక్టరేట్ సిబ్బంది రాజేష్, సాయికృష్ణ, తుడా ఈఈ రవీంద్ర, జిల్లా సర్వే విభాగం డీడీ అరుణ్‌కుమార్



కలెక్టరేట్ ఏఓ భారతి, కలెక్టరేట్ తహసీల్దార్ కుప్పయ్య, కలెక్టరేట్ డీటీ శిరీష, తిరుపతి ఆర్‌డీఓ ఆఫీస్ ఏఓ రూన్సీలక్ష్మి కలెక్టరేట్ ఉద్యోగి జ్యోతి, తిరుపతి గంగమ్మ ఆలయ ఈఓ జయకుమార్, గంగమ్మ ఆలయ ఉద్యోగి అయ్యప్ప, ఉద్యానశాఖ అధికారి రాధారాణి, సీఐ రామకృష్ణ, అవార్డు అందుకుంటున్న ఏఎస్పీ రవి మనోహరాచారి, ఏఎస్పీ వెంకట్రావ్



సీఐ ఇమ్రాన్ బాషా, సీఐ వినోద్‌కుమార్, సీఐ రమణారెడ్డి, సీఐ జయచంద్ర, సీఐ గోపి, సీఐ సురేంద్రనాయుడు, సీఐ మురళీకృష్ణ, ఎస్ఐ సాయినాథ్ చౌదరి, ఎస్ఐ రాజశేఖర్



ఎస్ఐ విజయలక్ష్మి, ఎస్‌బీ ఎస్ఐ సోమలనాయక్, పోలీస్ సిబ్బంది కార్తీక్, సుమాల్‌కుమార్, ఈశ్వరయ్య, పురుషోత్తమ నాయుడు, మస్తాన్ అలీ, అవార్డు అందుకుంటున్న సీఐ వినోద్‌కుమార్, గురుకుల సంక్షేమాధికారి అనీలా కుమారి

శ్రీవారి దర్శనానికి 8 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాం ప్లెక్స్‌లో 5 కంపార్ట్‌మెంట్లు ఖాళీగా ఉన్నాయి. శనివారం అర్ధరాత్రి వరకు 77,651 మంది స్వామివారిని దర్శించుకోగా 26,677 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.07 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 8 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 3 గంటల్లో దర్శనం లభిస్తోంది.

విచ్చలవిడిగా 'చుక్క..ముక్క'!

- యథేచ్ఛగా మాంసం విక్రయాలు
- బ్యాక్‌డోర్‌లో మద్యం అమ్మకాలు
- పట్టించుకోని అధికారులు
- తూతూ మంత్రంగా తనిఖీలు

శ్రీకాళహస్తి/శ్రీకాళహస్తి రూరల్ (రేణిగుంట)/నాగలాపురం : గణతంత్ర దినోత్సవం సందర్భంగా మద్యం, మాంసం విక్రయాలపై ప్రభుత్వం నిషేధం విధించింది. అయినప్పటికీ ఆదివారం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మాత్రం యథేచ్ఛగా మద్యం ఏరులై ప్రవహించింది. విచ్చలవిడిగా మాంసం, చేపల విక్రయాలు సాగాయి. దాబాలు, హోటళ్లలేక మాంసాహారం సైతం అమ్మకాలు కొనసాగాయి. ప్రధానంగా అధికార పార్టీ పట్టణ కార్యాలయ సమీపంలో గుట్టుగా మద్యం విక్రయాలు సాగించారు. అలాగే మార్కెట్ వీధి, కొత్త బస్టాండు, మిట్టకండిగ, రాజీవ్ నగర్‌లోని బెల్ట్ దుకాణాలు, అగ్రహారం టర్నింగ్, హాస్పిటల్ రోడ్డులోని బార్‌లలో బ్యాక్ డోర్ అమ్మకాలు సాగించారు. ఇదే అదునుగా కొందరు వైన్‌షాపు యజమానులు అధిక ధరలకు మద్యం విక్రయించి సొమ్ము చేసుకున్నారు. ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో మున్సిపల్ కమిషనర్ గిరి ఆధ్వర్యంలో సిబ్బంది పట్టణ సమీపంలోని పలు దాబాల్లో తనిఖీలు చేపట్టారు. బైపాస్‌రోడ్డులోని ఓ ప్రైవేట్ కల్యాణమండపం దగ్గ దాబాలో మాంసాహారం సిద్ధం చేస్తుండగా స్వాధీనం చేసుకున్నారు. అయితే స్థానిక కూటమి నేతలు జోక్యం చేసుకోవడంతో ఎలాంటి కేసులు నమోదు చేయకుండా వదిలేసినట్లు తెలిసింది.

ఇదేనా గౌరవం..?

స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం రోజున మద్యం, మాంసం విక్రయాలు చేయరాదని నిషేధం ఉంది. అయితే ఆదివారం గణతంత్ర దినోత్సవం రోజున తిరుపతిలో మాత్రం మాంసం దుకాణదారులు తమ దుకాణాలను కాస్త మూత వేసి...లోపల వైపు నుంచి జోరుగా విక్రయించారు. ఇక చేపల మార్కెట్ వద్ద దుకాణాలనే తెలిసి బహిరంగంగా కొందరు విక్రయించారు.

సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి



• అమ్మ మనసు

తిరుపతి పోలీస్ పరేడ్ మైదానంలో ఆదివారం రిపబ్లిక్ డే వేడుకల్లో అధికారులు నిమగ్నమయ్యారు. వేదికపై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ బిజీగా ఉన్నారు. ఆయన సతీమణి తమ ఆరునెలల బాబుతో ఆశీనులయ్యారు. కార్యక్రమ హడావుడికి చిన్నారి ఏడుపు మొదలెట్టడంతో జేసీ ఓదార్చేందుకు యత్నించారు. ఆ దంపతుల అవస్థను గమనించిన తిరుపతి కార్పొరేషన్ కమిషనర్ మౌర్య వెంటనే బిడ్డను దగ్గరకు తీసుకున్నారు. బాబును ప్రేమగా లాలించి అమ్మ మనసు చాటుకున్నారు.

– తిరుపతి అర్బన్



తప్పుడు కేసులు పెట్టిన పోలీసులపై ప్రైవేటు కేసులు

- పార్టీ నేతలు, బాధితులకు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి భరోసా

పాకాల : తప్పుడు కేసులు పెట్టి వేధించే పోలీసులపై కూడా కోర్టుల్లో ప్రైవేటు కేసులు వేసి అండగా నిలబడతామని పార్టీ నేతలు, బాధితులకు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి భరోసా ఇచ్చారు. మండలంలోని పేరసానిపల్లె, గుండ్లగుట్టపల్లె, ఉప్పరిపల్లెలో ఆయన ఆదివారం పలువురు నాయకులు, కార్యకర్తలను పరామర్శించారు. పేరసానిపల్లె పంచాయతీ మాజీ సర్పంచ్ రామచంద్రయ్యశెట్టి, పేరసానిపల్లెకు చెందిన జి.నాగరాజు, తురకపల్లె వాసి రహీం, దామలచెరువుకు చెందిన రహీంను పరామర్శించారు. ఇటీవల పోలీసులు తప్పుడు కేసులు బనాయించి వేధింపులకు గురి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలతో సమావేశమై పైవిధంగా స్పందించారు. అనంతరం పాకాలలో మాజీ ఎమ్మెల్యే జయదేవనాయుడు దంపతుల ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఎంపీపీ లోకనాథం, పార్టీ నేతలు నంగా నరేష్ రెడ్డి, కపిలేశ్వర్‌రెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, మునీర్, గుండ్లూరు సురేష్, భాస్కర్ నాయుడు, రాజేష్, మధు, ఇమ్రాన్, ఆయా ప్రాంతాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



తప్పుడు కేసులు ఎదుర్కొంటున్న వారికి భరోసా కల్పిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

అట్టహాసంగా మసీదు ప్రారంభోత్సవం

తిరుపతి రూరల్: మండలంలోని తనపల్లె గ్రామానికి వెళ్లే మార్గంలో మదానీ-ముసల్లా మసీదును ఆదివారం ప్రార్థనల నడుమ వేడుకగా ప్రారంభించారు. మసీదు నిర్మాణానికి కోట్లాది రూపాయల విలువైన భూమిని విరాళంగా ఇచ్చిన పాలగిరి హుస్సేన్, అతని కుమారులు పాలగిరి బావాజీ, పాలగిరి రియాజ్‌లను మత గురువులు ప్రత్యేకంగా సత్కరించి దీవించారు. అనంతరం ప్రారంభోత్సవానికి చిత్తూరు ఎంపీ ప్రసాదరావు, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిని ముస్లిం సంప్రదాయ పద్ధతిలో సత్కరించారు. దీని నిర్మాణానికి అప్పటి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సాయంతోనే మొదలు పెట్టినట్టు నిర్వాహకులు చెప్పారు. పలువురు నేతలు, మత పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మసీదు ప్రారంభోత్సవంలో పాల్గొన్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

పాఠశాలకు భారీ సాయం

- కంప్యూటర్ కొనుగోలుకు రూ.50వేలు
- టెన్త్ విద్యార్థులను ప్రోత్సహించడానికి రూ.3 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్
- విద్యార్థినికి వైద్యం కోసం రూ.70 వేలు సాయం



హెచ్‌ఎం వాగ్దేవికి విరాళం అందజేస్తున్న ఆనందమనాయుడు

రామచంద్రాపురం: మండలంలోని కమ్మకండ్రిగలోని చేకూరు నాగమనాయుడు ఎర్రమ్మ ఉన్నత పాఠశాల ప్లస్‌కు కంప్యూటర్ కొనుగోలు నిమిత్తం అదే గ్రామానికి చెందిన చేకూరు కోదండ రామానాయుడు, ఆనందమనాయుడు కుటుంబ సభ్యులు ఆదివారం రూ.50 వేలను హెచ్‌ఎం వాగ్దేవికి విరాళంగా అందజేశారు. పదో తరగతి విద్యార్థులను ప్రోత్సహించడానికి రూ.3 లక్షలు బ్యాంకులో డిపాజిట్ చేసినట్లు చెప్పారు. దీని నుంచి వచ్చే వడ్డీతో ప్రతి ఏడాది పదవ తరగతి ఫలితాలలో మొదటి మూడు స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులుగా ఇవ్వనున్నట్టు తెలిపారు. అలాగే పాఠశాలలో 6వ తరగతి విద్యార్థిని యాస్మిన్‌కు వైద్యసేవల నిమిత్తం రూ.70 వేలు ఇచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేణుగోపాల్ నాయుడు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరామర్శ

రామచంద్రాపురం: మండలంలోని నడవలూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు యోగానందరెడ్డి పెదనాన్న నాసిపిరెడ్డి గారి మునిరెడ్డి కుటుంబాన్ని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి భూమన కరుణాకరరెడ్డి ఆదివారం పరామర్శించారు. నాసిపిరెడ్డి గారి మునిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఇటీవలే అనారోగ్యంతో మరణించారు.



నివాళులర్పిస్తున్న భూమన కరుణాకరరెడ్డి

ధ్యానంతో ఉత్తమ ఫలితాలు

పాకాల: శ్వాస మీద ధ్యాస ఉంచి ధ్యానం చేస్తే ఉత్తమ ఫలితాలు పొందవచ్చని పాకాల పిరమిడ్ ఇన్‌చార్జ్ భూలక్ష్మి అన్నారు. ఆదివారం ఈశ్వర పిరమిడ్ నిర్వాహకుల ఆధ్వర్యంలో శాఖాహారంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా టీపీజీ ట్రస్ట్ ఇన్‌చార్జ్ శోభారాణి హాజరయ్యారు. గీతవనం ప్రభాకర్, స్థానికులు పాల్గొన్నారు.

క్లుప్తంగా


కోర్టులో ఘనంగా గణతంత్ర దిన వేడుకలు



జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న తిరుపతి మూడవ అదనపు జిల్లా జడ్జి గురునాథ్, వినియోగదారుల కమిషన్ అధ్యక్షురాలు స్నేహలత

తిరుపతి లీగల్: తిరుపతి కోర్టు ఆవరణలోని మూడవ అదనపు జిల్లా జడ్జి కోర్టు ప్రాంగణంలో మూడవ అదనపు జిల్లా జడ్జి గురునాథ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అదనపు జిల్లా జడ్జిలు రాంగోపాల్, అర్చన, రామచంద్రు డు, నరసింహ మూర్తి, సీనియర్ సివిల్ జడ్జిలు, జూనియర్ సివిల్ జడ్జిలు, న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, గవర్నమెంట్ ప్లీడర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు గోపీచంద్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు కార్యవర్గ సభ్యులు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు పాల్గొన్నా రు. అలాగే, ఎంఆర్ పల్లె సమీపంలోని తిరుపతి జిల్లా వినియోగదారుల కమిషన్ వద్ద అధ్యక్షురాలు స్నేహలతా రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సభ్యులు నాగ శశిధర్ రెడ్డి, న్యాయవాదులు, కమిషన్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో ఆరోగ్యం



విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న న్యాయమూర్తులు

తిరుపతి లీగల్: కోర్టు కేసుల ఒత్తిడితో ఉన్న న్యాయవాదులు క్రీడలు ఆడడం వల్ల ఒత్తిడి తగ్గి ఆరోగ్యంగా ఉంటారని తిరుపతి ఐదవ అదనపు జిల్లా జడ్జి రామ్ గోపాల్, పదవ అదనపు జిల్లా జడ్జి టి. రామచంద్రుడు అన్నారు. ఆదివారం తిరుపతి న్యాయవాదుల అసోసియేషన్ స్పోర్ట్స్ కమిటీ న్యాయవాదులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించింది. విజేతలకు న్యాయమూర్తి బహుమతులు అందజేశారు. తిరుపతి ఐదవ అదనపు జిల్లా జడ్జి రూ.5వేలను న్యాయవాదుల సంఘానికి అందజేశారు. నాల్గవ అదనపు జిల్లా జడ్జి జి అర్చన, తిరుపతి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు గోపీచంద్, స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ ఎస్ భార్గవ్, చంద్రమోహన్, ఇతర కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఎమరాల్డ్స్‌లో ఘనంగా స్పార్క్-2025



స్పార్క్ ఆఫ్ ద ఇయర్ అవార్డు అందుకుంటున్న విద్యార్థి నిరంజన్‌రెడ్డి

తిరుపతి సిటీ: స్థానిక ఎల్ఐసీ రోడ్డులోని ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాలలో స్పార్క్-2025ను ఆదివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల స్కిల్ డెవలప్‌మెంట్, ఆంగ్లభాష పరిజ్ఞానం పెంపొందించేదుకు ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్లు గిరిధర్, విశ్వనాథ్ తెలిపారు. ఈ ఏడాది నిర్వహించిన వీడియో ప్రజెంటేషన్, గ్రూప్ డిస్కషన్, ఎక్స్ టెంపర్ వంటి పోటీలలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారని, విద్యార్థి నిరంజన్‌రెడ్డి స్పార్క్ ఆఫ్ ద ఇయర్ అవార్డు కింద రూ. 5వేల బహుమతి, ద్వితీయ బహుమతిగా డింపిల్ కారుణ్య రూ.3వేలు, తృతీయ బహుమతి సుదేవి దక్కించుకున్నారని తెలియజేశారు.

దళిత ఎంపీటీసీకి అవమానం

తిరుపతి రూరల్: మండలంలోని గాంధీపురం పంచాయతీలో నిర్వహించిన రిపబ్లిక్ వేడుకల్లో దళిత ఎంపీటీసీ జయకర్‌కు జాతీయ జెండా సాక్షిగా అవమానం ఎదురైంది. పంచాయతీ కార్యదర్శి సుజాత జెండా ఆవిష్కరణ తర్వాత సర్పంచ్, ఎంపీటీసీలను మాట్లాడకుండా అడ్డుకున్నారు. కొందరు టీడీపీకి చెందిన చోటా నేతలు చెప్పారని..ఆమె జెండా ఆవిష్కరణ తర్వాత వెంటనే జాతీయ గీతం పాడించి కార్యక్రమాన్ని ముగించారు. దీనిపై కార్యదర్శిని వార్డు సభ్యులు, సర్పంచ్ నిలదీశారు.

జాతీయ నేతల స్ఫూర్తితో సేవలు

- అందరి భాగస్వామ్యంతో విస్తృతంగా ధర్మప్రచారం
- గణతంత్ర దినోత్సవంలో టీటీడీ ఈఓ శ్యామలరావు



గౌరవ వందనం స్వీకరిస్తున్న టీటీడీ ఈఓ శ్యామలరావు

తిరుపతి కల్చరల్: భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు జాతీయ నేతలు అకుంఠిత దీక్షతో ఎన్నో త్యాగాలు చేశారని, అలాంటి వారిని టీటీడీ ఉద్యోగులు స్ఫూర్తిగా తీసుకుని భక్తులకు మెరుగైన సేవలు అందించాలని టీటీడీ ఈఓ జె.శ్యామలరావు పిలుపునిచ్చారు. 76వ గణతంత్ర దిన వేడుకలు ఆదివారం టీటీడీ పరిపాలన భవనంలో ఘనంగా నిర్వహించారు. టీటీడీ ఈఓ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం టీటీడీలో ఉత్తమ సేవలు అందిస్తున్న 36 మంది అధికారులు, 267 మంది ఉద్యోగులకు, అలాగే ఎస్వీబీసీలో ఏడుగురు ఉద్యోగులకు 5 గ్రాముల శ్రీవారి వెండి డాలర్లు, ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. అదనపు ఈఓ సీహెచ్.వెంకయ్య చౌదరి, జేఈఓ వి.వీరబ్రహ్మం, డీఎల్ఓ వర ప్రసాద్‌రావు, సీఈ సత్యనారాయణ, ఎఫ్ఏ అండ్ సీఏఓ బాలాజి, సీపీఆర్ఓ డాక్టర్ టి.రవి, అదనపు సీవీఎస్ఓ శివకుమార్‌రెడ్డి, పాల్గొన్నారు.

ప్రత్యేక ఆకర్షణగా టీటీడీ జాగిలాల ప్రదర్శన

టీటీడీ నిఘా, భద్రత విభాగం జాగిలాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డాగ్ స్క్వాడ్ ఇన్‌చార్జి అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో విరాట్, శింబా, బ్యూటీ జాగిలాలు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఎస్వీ సంగీత, నృత్య కళాశాల విద్యార్థుల దేశభక్తి పూరిత సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

టాస్క్ ఫోర్స్ కార్యాలయంలో..

తిరుపతి మంగళం: ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ (ఆర్ఎస్ఏఎస్టీఎఫ్) కార్యాలయం ఆవరణలో టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించి మాట్లాడారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.. డీఎస్పీలు జి.బాలిరెడ్డి, వీ.శ్రీనివాస రెడ్డి, ఎండీ షరీఫ్, ఏసీఎఫ్ జె. శ్రీనివాస్, సీఐ సురేష్, ఆర్ఐ బి.సాయి గిరిధర్, ఎస్ఐ రఫీ, ఏసీఎఫ్‌లు మురళీకృష్ణ, ప్రేమ, ఆర్ఎస్ ఐలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో..

తిరుపతి అర్బన్: కలెక్టరేట్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డీఆర్వో నరసింహులు, పలువురు కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు. జేసీ మాట్లాడారు. అలాగే కలెక్టర్ బంగ్లాలో పలువురు విద్యార్థులతో కలసి కలెక్టర్ దంపతులు జెండా ఆవిష్కరించారు. అలాగే రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్‌తోపాలు పలు విభాగాల్లో వేడుకలు నిర్వహించారు.

కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ కార్యాలయంలో..

తిరుపతి కల్చరల్: కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పీసీ.రాయులు ఆధ్వర్యంలో గాంధీ రోడ్డులోని ట్రస్ట్ కార్యాలయంలో ముఖ్య అతిథులు బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, అజయ్‌కుమార్‌లతో కలిసి జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు బండి మధుసూదన్‌రెడ్డి, ఉదయగిరి కృష్ణమూర్తి, సుబ్రమణ్యంరెడ్డి , జేసీఐ ఉపాధ్యక్షుడు రత్నశేఖర బీజేపీ నేతలు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే పలు విద్యాసంస్థల్లో ఆయా విద్యాసంస్థల అధినేతలు జాతీయ పతాకం ఎగురవేసి విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి గౌరవ వందనం చేశారు. అనంతరం విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

- కొర్లగుంటలోని శ్రీబాలాజీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ ఉపాధ్యక్షుడు అల్లాబాషా జాతీయ జెండా ఆవిష్కరించారు. యూనియన్ గౌరవాధ్యక్షుడు ఎం.తంగవేలు, సభ్యులు పాల్గొన్నారు.
- రాస్ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటరత్నం జెండా ఆవిష్కరించి ప్రసంగించారు. ప్రత్యేక ప్రతిభావంతుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మునిరత్నమ్మ, రాస్ వివిధ ప్రాజెక్టుల సిబ్బంది పాల్గొన్నారు.
- ఎన్‌జీవో కాలనీలోని అమర జవాన్ పార్క్‌లో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మాజీ వింగ్ కమాండర్ భాస్కర్‌రెడ్డి, కెప్టెన్ గోపాల్, సుబేదార్ లీలాకృష్ణ, హవల్దార్లు బాలాజి, ఆనందరెడ్డి, మాజీ సైనికులు పాల్గొన్నారు.
- శ్రీపురం కాలనీలోని భాష్యం స్కూల్లో శ్వేత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఏఆర్.రెడ్డి జెండా ఆవిష్కరించి మాట్లాడారు. లిటిల్ చాంప్స్ ఇన్‌చార్జ్ సుధాకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.
- **తిరుపతి తుడా:** స్థానిక నెహ్రూనగర్‌లోని నూరానీ మసీద్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో ముస్లిం మైనారిటీ విద్యార్థులు జాతీయ జెండాలను చేతబూని భారత్ మాతాకీ జై అంటూ నినదించారు.
- ఈఎస్ఐ ఆసుపత్రిలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం శ్యామ్‌బాబు జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు
- ఎన్జీఓ కాలనీ వీర జవాన్ పార్క్‌లో మాజీ సైనికులు , విద్యార్థులతో కలసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జాతీయ జెండా ఆవిష్కరించారు.

చంద్రగిరి నియోజకవర్గంలో..

రామచంద్రాపురం/చంద్రగిరి/పాకాల, భాకరాపేట (చిన్నగొట్టిగల్లు): చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, స్కూళ్లు, ప్రైవేటు విద్యా సంస్థల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. ఎంపీపీలు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎస్ఐలు, ఎంఈఓలు, వెలుగు ఏపీఎంలు త్రివర్ణ పతాకం ఎగురవేసి మాట్లాడారు. సీ.రామాపురం సమీపంలోని వెరిటాస్ సైనిక్ స్కూల్లో వేడుకలకు ఎయిర్ కమొడోర్ వీఎం రెడ్డి ముఖ్య అతిథిగా జెండా వందనం చేశారు. విద్యార్థుల పరేడ్, విన్యాసాలు ఆకట్టుకున్నాయి. తొండవాడ సమీపంలోని జేఎస్ఎస్ ఉర్దూ, అరబిక్ స్కూల్లోనూ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే పాకాల లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు తులసీరామన్ పాకాలలో నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయా చోట్ల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సుధహో పాఠశాలలో..



విశ్వం విద్యాసంస్థల్లో..



ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ వద్ద..



టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో..



గణతంత్ర వేడుకలో డాక్టర్ పీసీ రాయులు



పాకాల: అంబేద్కర్ భవన్ వద్ద



నెహ్రూనగర్‌లోని నూరానీ మసీద్‌లో ..

సమష్టి కృషితో భక్తులకు మెరుగైన సేవలందిస్తాం

–టీటీడీ అదనపు ఈఓ. వెంకయ్య చౌదరి



పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరిస్తున్న టీటీడీ అదనపు ఈఓ

తిరుమల: భక్తుల అభిప్రాయం మేరకు దర్శనంతోపాటు ఇతర వసతులు కల్పిస్తున్నామని టీటీడీ అదనపు ఈఓ సీహెచ్ వెంకయ్య చౌదరి అన్నారు. తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనం ప్రాంగణంలో ఆదివారం 76వ గణతంత్ర వేడుకల్లో ఆయన జాతీయ పతాకం ఎగురవేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి మాట్లాడారు. ఈ నెల 10 నుంచి 19 వరకు 6.80 లక్షల మంది భక్తులు వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నట్లు తెలిపారు.తిరుమలలో వసతి గదుల కేటాయింపులో ఉన్న సమస్యలు పరిష్కరించి, మరి కొన్ని కాటేజీలలో మరమ్మతులు త్వరగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తెస్తామన్నారు. తిరుమలలో అన్ని విభాగాల సమష్టి కృషితో వంద శాతం మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సీఈ సత్యనారాయణ, వీజీఓలు రాంకుమార్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు..



ప్రసంగిస్తున్న ఎస్వీయూ వీసీ అప్పారావు



సంస్కృత వర్సిటీలో..



మహిళా వర్సిటీలో .



వేదిక్ వర్సిటీలో..

గణతంత్ర్య దినోత్సవంలో వర్సిటీల వీసీలు పిలుపు

తిరుపతి సిటీ: రాజ్యాంగ స్ఫూర్తితో యువత ముందుకుపోవాలని ఎస్వీయూ వీసీ సీహెచ్ అప్పారావు పిలుపునిచ్చారు. వర్సిటీ గ్రౌండ్‌లో ఆయన జాతీయ జెండా ఆవిష్కరించి ప్రసంగించారు. రిజిస్ట్రార్ భూపతినాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే పద్మావతి మహిళా వర్సిటీలో వ్యవసాయ శాస్త్రవేత్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ సుభాష్ పాలేకర్, వేదిక్ వర్సిటీలో వీసీ రాణి సదాశివమూర్తి, సంస్కృత వర్సిటీలో వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, వెటర్నరీ వర్సిటీలో వీసీ రమణ, ఎస్వీ వెటర్నరీ కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతిరామయ్య, ఆర్ఏఆర్ఎస్‌లో ఏడీఆర్ డాక్టర్ సుమతి, ఎస్వీ అగ్రికల్చరల్ కళాశాలలో అసోసియేట్ డీన్ రమణ, ఎస్వీడబ్ల్యూ, ఎస్వీ ఆర్ట్స్, ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాలల్లో ప్రిన్సిపాళ్లు డాక్టర్ నారాయణమ్మ, డాక్టర్ బి.సత్యనారాయణ, డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరించి మాట్లాడారు. యువత భారత దేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పాలని, గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో దేశాన్ని అన్నింటా ముందంజలో నిలిపేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేర్వేరు కార్యక్రమాల్లో మహిళా వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఉమ, రిజిస్ట్రార్ రజిని, సంస్కృత వర్సిటీ రిజిస్ట్రార్ తారకరామ కుమార్ శర్మ వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. పలు పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు. కాలేజీల్లో ఎన్‌సీసీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ప్రదర్శించిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

సౌర విద్యుత్తుకు ప్రాధాన్యత



సీఎండీ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న చీఫ్ జనరల్ మేనేజర్లు రమణాదేవి, వరకుమార్, డైరెక్టర్ అయూబ్ ఖాన్

తిరుపతి రూరల్: డిస్కం పరిధిలో రూఫ్ టాప్ సౌర విద్యుత్ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఎస్పీడీసీఎల్) సిఎండి సంతోష్ రావు పునరుద్ఘాటించారు. తిరుపతిలోని ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో జాతీయ జెండా ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు, బెస్ట్ సర్కిల్, బెస్ట్ డివిజన్, బెస్ట్ సబ్-డివిజన్, బెస్ట్ సెక్షన్లకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు ప్రదానం చేశారు. అనంతరం నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సంస్థ డైరెక్టర్లు లక్ష్మీ నరసయ్య, చీఫ్ జనరల్ మేనేజర్లు, ధర్మజ్ఞాని, జానకిరామ్, ఆదిశేషయ్య, పద్మ, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ జనార్దన్ నాయుడు, సీజీఆర్ఎఫ్ చైర్మన్ శ్రీనివాస ఆంజనేయమూర్తి, జాయింట్ సెక్రటరీ గోపాలకృష్ణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవన స్థలం కబ్జాకు యత్నం



తిరుపతి మంగళం : తిరుపతి చెన్నారెడ్డికాలనీలోని అంబేద్కర్ భవన స్థలాన్ని టీడీపీ నాయకులు జి. మునిరత్నం నాయుడు, కె. మునిరత్నం నాయుడు, ఉష, బాలముని నకిలీపత్రాలను సృష్టించి కూటమి ప్రభుత్వం అండదండలతో కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బలహీన వర్గాల అభ్యున్నతి సంఘం (ఏడు కాలనీలు) నాయకులు బీఎస్. ప్రభాకర్, రాజశేఖర్, దేవరాజులు, బొగ్గుల వెంకటేష్, మల్లారపు మధు, అరుణ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ భవన స్థలాన్ని కాపాడాలంటూ ఆదివారం చెన్నారెడ్డికాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘం నాయకులు, స్థానికులుఆందోళన చేశారు. భారీ ర్యాలీ నిర్వహించారు. కార్పొరేటర్ పుణీత, నాయకులు చెంగల్రాయులు, ప్రకాష్, మురుగ, ప్రమీలమ్మ, వనజ పాల్గొన్నారు.

చిత్రకారులను ప్రోత్సహిస్తాం

తిరుపతి అర్బన్: చిత్రకారులను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. ఆదివారం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఓ హోటల్‌లో శ్రీపద్మావతి చిత్రాలయం పేరిట ఉమెన్ ఆర్ట్ ఎగ్జిబిషన్ ఆదివారం ముగిసింది. చిత్రకారిణులు కిరణ్‌కుమారి, (స్టిల్ఆర్ట్), గాయత్రీ దేవి (తంజావూరు), రాగిమాను శ్రీదేవి (సంప్రదాయ చిత్రకళ), బి.అర్చన (నిర్మల్, మధుబని), కలంకారీ (ఊర్మిళ), లావణ్య (మండల), సాయిదివ్య, జానకి (మోడరన్ ఆర్ట్) చిత్రించిన చిత్రాలను ఆసక్తిగా పరిశీలించి వారితో కలెక్టర్ ముచ్చటించారు.

రాజ్యాంగ విలువలను కాపాడుదాం



జాతీయ జెండా ఎగురవేస్తున్న కమిషనర్ మౌర్య



ప్రశంసాపత్రాలను అందజేస్తున్న స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్వీకుమార్

తిరుపతి తుడా: భారత రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్ మౌర్య అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో జాతీయ పతాకం ఆవిష్కరించి ఆమె మాట్లాడారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ శిరీష, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు

- స్విమ్స్ ఆసుపత్రిలో డైరెక్టర్, వీసీ డాక్టర్ ఆర్వీ కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ప్రతిభ చూపిన 131 మంది శాశ్వత ఉద్యోగు లకు ప్రశంసాపత్రాలు అందజేశారు. అధికారు లు, వైద్యులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- ఎస్వీ వైద్య కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖరన్ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.ప్రొఫెసర్లు,ఉద్యోగులు,విద్యార్థులు పాల్గొన్నారు



ఎస్వీ వైద్య కళాశాలలో..



ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న తుడా ప్లానింగ్ ఆఫీసర్

వీక్ష ద స్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవం



వీక్ష ద స్కూల్లో స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు



శ్రీచైతన్య టెక్నో స్కూల్ చిన్నారులు

తిరుపతి కల్చరల్: బైరాగిపట్టెడలోని వీక్ష ద స్కూల్‌లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం ఘ నంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎస్వీయూ జంతు శాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ చింతాడ వివేక్ జెండా ఆవిష్కరించారు. ఆయనతోపాటు పాఠశాల చైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడారు. మన దేశ నిర్మాణం పాఠశాల నుంచి ఆరంభం అవుతుందని, దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు అలరించారు. అన్నమయ్య డ్యాన్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్రీరామ్‌బాబు, అన్నమయ్య జిల్లా బీసీ ప్రధాన కార్యదర్శి రెడ్డెప్ప, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య టెక్నో స్కూల్లో..

బైరాగిపట్టెడలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్ ఐపీఎల్ బ్రాంచ్‌లో ఏజీఎం సురేష్ ముఖ్య అతిథిగా జెండా ఆవిష్కరించి మాట్లాడారు. గణతంత్ర దినోత్సవం ప్రత్యేకత, మహనీయుల త్యాగాలను గురించి వివరించారు. స్వాతంత్ర సమరయోధుల వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ప్రిన్సిపల్ అన్నపూర్ణ, ఏఓ రవిబాబు, వివిధ విభాగాల ఇన్‌చార్జ్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

తిరుపతి కల్చరల్: శ్రీకాకుళంలో ఫిబ్రవరి 6 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్న ఏఐవైఎఫ్ 22వ రాష్ట మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి శివారెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం గంధమనేని శివయ్య భవన్‌లో రాష్ట్ర మహాసభల పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఏఐఎస్ఎఫ్ నేతలు చంద్ర, ఉదయ్‌కుమార్, హరికృష్ణ,రాజ్, ఏఐవైఎఫ్ నేతలు పాల్గొన్నారు.

టీటీడీలో వివిధ విభాగాల పురస్కార గ్రహీతలు వీరే!



ఈవో నుంచి ప్రతిభా అవార్డు అందుకుంటున్న ఎఫ్‌సీఏఓ బాలాజీ | చీఫ్ ఇంజనీర్ సత్యనారాయణ | సీపీఆర్ఓ రవి | ట్రాన్స్‌పోర్ట్ జీఎం శేషారెడ్డి | డెప్యూటీ ఈఓలు భాస్కర్, దేవేంద్రబాబు, వెంకటయ్య, గోవిందరాజన్, నగేష్‌బాబు ,ప్రశాంతి



నరసింహమూర్తి | చంద్రశేఖర్ | ధనంజయులు | దొరస్వామి నాయక్ | గోపినాథ్ | సుందర రత్నం | పద్మావతి | తారక్ రామ్ | నటరాజ్ | శశికుమార్



హరినాథ్ | సతీష్‌కుమార్ | కళావతి | జానకిరామిరెడ్డి | శ్రీనివాసాచార్యుడు | అర్చకుడు మారుతి | డాక్టర్ భారత్‌కుమార్ | జ్యోత్స్నాదేవి | బాలసుబ్రమణ్యం | భానుమూర్తి



ఇంద్రజ | అశోక్‌కుమార్ | పూర్ణయ్య | సుభాస్కర్ నాయుడు | హరికృష్ణ | జగదీష్ | వెంకటప్రసాద్‌బాబు | బాలాజీ | మోహన్ | పురుషోత్తం నాయుడు